Hyderabad Metropolitan Development Authority
District Commercial Complex, HUDA Building, Tarnaka – 500007.

## మెట్రోపాలిటన్ కమీషనర్ కార్యాలయము, హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ, తార్నాక

## ప్రకటన

హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ పరిధిలోని భూసమీకరణ ప్రాంతం యొక్క భూ యజమానులకు తెలియజేయునది ఏమనగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధి లో భూసమీకరణ (లాండ్ పూలింగ్) విధానం/ప్రాంత అభివృద్ధి ప్లాన్/వివిధ అభివృద్ధి పధకములలో భాగస్వామ్యమగుటకు భూయజమానుల సుముఖత కోరుతూ ఈ క్రింద చూపిన సంక్షిప్త ప్రకటన ఏమనగా..

1. హైదరాబాద్ మెట్రో పాలిటన్ పరిధి లో వివిధ అభివృద్ధి పధకముల/ప్రాంత అభివృద్ధి కోసం భూ సమీకరణ పద్ధతి ద్వారా జి.ఓ.ఎం.ఎస్. నెం. 306, పట్టణాభివృద్ధి విభాగం, తేది: 7-12-2017 ద్వారా హెచ్ఎండీఏ నియమ నిబంధనల ప్రకారం భూసమీకరణ చేయుటకై తెలంగాణా ప్రభుత్వ ఆమోదము తెలిపినది.

2. నూతన ప్రభుత్వ విధానం, భూ సమీకరణ పద్ధతిన భూ యజమానుల భాగస్వామ్యంతో ఆ యా ప్రాంతాల అభివృద్ధి/వివిధ అభివృద్ధి పధకాల కోసం హెచ్ఎండీఏ భూమి సమీకరించును. భూ యజమానులకు ఖర్చులతో నిమిత్తం లేకుండా, మూడు సంవత్సరాల నిర్ధారిత కాలం లో ప్రాజెక్టు కోసం భూమిని అభివృద్ధి చేయడం జరుగుతుంది. అభివృద్ధి కోసం అయ్యే ఖర్చులకనుగుణంగా అభివృద్ధికి వీలున్న భూమి లో నిర్ధారిత వాటాల ప్రకారం భూ యజమానులకు అభివృద్ధి చేసిన భూమిని కేటాయించడం జరుగుతుంది. నిబంధనల ప్రకారం రోడ్లు, ఖాళీ ప్రదేశాన్ని వదిలి మౌళిక వసతులు కల్పించబడ్డ తరువాత, అభివృద్ధి పరిచిన లే అవుట్లలో భూ యజమానులకు నిర్దేశిత వాటాల ప్రకారం ప్లాట్లు కేటాయించబడతాయి. అభివృద్ధి పరిచిన ప్లాట్లకు తప్పని సరిగా మౌళిక సదుపాయాలు కల్పించబడతాయి. సదరు సదుపాయాలు చట్టం మరియు మెట్రో పాలిటన్ అభివృద్ధి ప్రణాళిక-2031 మరియు నియమ నిబంధనలు అనుసరించి చేయబడును.

3. ఎ) భూ సమీకరణ (లాండ్ పూలింగ్) పద్ధతిలో భూ సమీకరణ కోసం, కనీసం 50 ఎకరాల విస్తీర్ణమైన భూమి ఉండవలెను.

   బి) భూమి పై సంపూర్ణంగా భూ యాజమాన్యపు హక్కు పట్టా (టైటిల్ క్లియర్) ఉండవలెను. కోర్టు కేసుల్లో ఉన్న భూములు తీసుకోబడవు.

   సి) ప్రతిపాదిత భూమి మాస్టర్ ప్లాన్ ప్రకారం బఫర్ జోన్, చెరువుల , ఫుల్ ట్యాంక్ లెవెల్( ఎఫ్.టి.ఎల్.), ఓపెన్ స్పేస్, జి.ఓ.ఎం.ఎస్. నెం. 111, పట్టణాభివృద్ధి విభాగం, తేది: 8/3/1996 ప్రకారం ఉండకూడదు.

4. హైదరాబాద్ ని విశ్వనగరంగా మార్చే ప్రక్రియలో బాగంగా హెచ్ఎండీఏ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అందుకు అవసరమైన భూమిని భూ సమీకరణ పద్దతి ద్వారా సేకరించడం జరుగుతున్నది. కనుక ఇష్టపడిన భూ యజమానులు తమ సుముఖతను వ్యక్తం చేస్తూ ఈ ప్రకటన వెలువడిన 45 రోజులలో తార్నాక లోని హెచ్ఎండీఏ కార్యాలయంలో మెట్రోపాలిటన్ కమీషనర్ కు అడ్రస్ చేస్తూ భూమి సమీకరణ విభాగంలో తమ భూముల యాజమాన్యాలకు సంబంధించిన అన్ని వివరాలు అనగా భూమి యొక్క ఖాతానంబర్, సర్వేనంబర్, మండలము, గ్రామం, భూమి, విస్తీర్ణము తదితర వివరాలతో దరఖాస్తు చేసుకొనవలెను.

5. భూయజమానుల సుముఖత అందిన వెంటనే హెచ్ఎండీఏ సదరు భూములను పరిశీలించి నియమ నిబంధనల మేరకు వెంటనే చర్యలు తీసుకొనబడును.

సం./-

మెట్రో పాలిటన్ కమీషనర్,

హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థ.

**Hyderabad Metropolitan Development Authority**
District Commercial Complex, HUDA Building, Tarnaka, Secunderabad - 500017

**Dt: 02.05.2019**

## PUBLIC NOTIFICATION

### EXPRESSION OF INTEREST INVITING LAND OWNERS TO PARTICIPATE IN LAND POOLING SCHEMES / AREA DEVELOPMENT PLANS / DEVELOPMENT SCHEMES IN HYDERABAD METROPOLITAN REGIONS

1. Government of Telangana have approved the Rules vide G.O.Ms.No.306 MA & UD Dept., dt: 07-12-2017 for facilitating, promoting and undertaking Land Pooling Scheme, Area Development Plans and Development Scheme through HMDA in the Hyderabad Metropolitan Region.

2. As per Government Policy, Land Pooling Scheme includes land assemblage on a large scale, with all development works and facilities undertaken by HMDA and with sharing of the 'Developable Area' of the Scheme between the land owners and HMDA in a definite ratio or proportion basing on the Project costs, etc., HMDA will take up all development works in a time bound manner of three years, with no costs or liability to the land owners of the Scheme. Developable area is arrived at after developing all roads, other infrastructure, mandatory open spaces and amenities, etc. Reconstituted plots are guaranteed with all infrastructure and other facilities. In conformity with the statutory Metropolitan Development Plan - 2031 and other rules and stipulations.

3. The other preconditions are as follows:

   (a) Lands in the Scheme should be in a contiguous block with minimum extent of 50 acres.

   (b) The ownership title should be clear. Disputed Lands and Land cases pending in the Courts will not be taken up in the LPS.

   (c) The Land Use should be inconformity with the Metropolitan Development Plan / Statutory Plan. Lands falling under Buffer Zone, FTL of Water Bodies, Open Spaces and Lands covering in G.O.Ms.No. 111 MA&UD Dept., dt: 08-03-1996 will not be considered.

4. Hence, in view of the above, HMDA intends to promote balanced development through Land Pooling and other Schemes within the Hyderabad Metropolitan Region in a big way and hereby invites application from all interested land owners having clear title to give their consent / willingness to participate in Land Pooling and other mentioned Scheme, within 30 days from issue of this notice in writing addressed to the Metropolitan Commissioner, HMDA, Tarnaka, Hyderabad – 500 007 in the Land Pooling Scheme by giving details such as Khata no. Sy.No., Mandal and Village name, District, extent etc for enabling HMDA to take up the Schemes so as to ensure planned development in a time bound manner.

5. Upon receipt of willingness from land owners, HMDA will take further action immediately with regard to feasibility and viability of taking up the Scheme accordingly as per the Rules.

Sd/-
METROPOLITAN COMMISSIONER,